క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిర్మల్‌చైన్‌గేట్: కలెక్టరేట్ 11కేవీ ఫీడర్ ప రి ధి లో మరమ్మతుల కారణంగా శుక్రవారం వి ద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ రవి ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్ట ర్, ఎస్పీ క్యాంపు కార్యాలయం, ఆర్డీవో, ము న్సిపాలిటీ కార్యాలయం, మయూరి హోటల్, తిరుమల లాడ్జి, కిసాన్ షాపింగ్‌మాల్ ప్రాం తాల్లో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివే స్తామని.. వినియోగదారులు సహకరిం చాలని కోరారు.

ఎఫ్‌ఏకు ఆర్థికసాయం

కుభీర్: మండల కేంద్రానికి చెందిన ఉపా ధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్(ఎఫ్‌ఏ) దశరథ్ ఇటీ వల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయప డ్డాడు. కొందరు ఉపాధి కూలీలు తలా కొంత జమ చేసి పోగు చేసిన రూ.15వేలను గురు వారం దశరథ్ ఇంటికి వెళ్లి వారి కుటుంబస భ్యులకు అందించారు. కార్యక్రమంలో ఉపా ధి కూలీలు డి.దత్తాత్రి, పి.లింగన్న, బి.రమేశ్, బి.నాగలింగం, నాగబాయి, రజిత, లక్ష్మి తదితరులు ఉన్నారు.

అర్హులకే ఉద్యోగాలు ఇవ్వాలి

నిర్మల్‌టౌన్: జిల్లాలో 70 శాతం నిరుద్యోగు లు బీసీ కుటుంబాలకు చెందిన వారే ఉన్నా రని.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో 50 శాతం వారికే ఇవ్వాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని బీసీ కార్యాలయంలో గురువారం మాట్లాడారు. మరోవైపు ఉద్యో గాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కేటీఆర్ రోడ్డు షోకు తరలిన నాయకులు

సోన్: జిల్లాకేంద్రంలో గురువారం రాత్రి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్డు షో నిర్వహించగా మండలంలోని న్యూవెల్మల్ బొప్పారం తదితర గ్రామాలకు చెందిన ఆ పార్టీ నాయకులు తరలివెళ్లారు. కార్యక్రమం లో వెంకాయి సాయిరెడ్డి, శబరి, కిరణ్‌రావు, మల్లయ్య, గంగారెడ్డి, నర్సారెడ్డి, మల్కారె డ్డి, రవిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేతల ప్రచారం



విఠాపూర్‌లో ప్రచారం చేస్తున్న నేతలు

కుంటాల: ఆరుగ్యారంటీల అమలులో కాంగ్రె స్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ మం డల కన్వీనర్ పడకంటి దత్తాద్రి పేర్కొన్నారు. గురువారం మండలంలోని విఠాపూర్, పెంచి కల్‌పాడ్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వ హించారు. ఆదిలాబాద్ ఎంపీగా బీఆర్‌ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జి పెంటవార్ దశరథ్, బోగ లక్ష్మ ణ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ బిట్లింగ్ నారాయణ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ వి ష య ం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు గురువారం నారాయణ కుటుంబాన్ని పరామ ర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేశ్వ ర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వడ్నాల రాజే శ్వర్, అట్ల రాంరెడ్డి, శ్రీనివాస్, నరేశ్‌రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా



రాచాపూర్ నుంచి వెళ్తున్న ఇసుక ట్రాక్టర్

లక్ష్మణచాంద: మండలంలోని ఆయా గ్రామా ల్లో వాగుల నుంచి ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్లలో అనుమతుల్లే కుండా ఇసుకను తరలిస్తున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదు. గురువారం పట్టప గలే రాచాపూర్ వాగు నుంచి ట్రాక్టర్‌లో ఇసు కను తరలిస్తున్నారు.రూ.లక్షల విలువైన ప్రజాధనం అక్రమార్కుల పాలవుతుందని.. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమా ర్కులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

డీపీవో పర్యటన

లోకేశ్వరం: ఎన్నికల వేళ ఓటర్లకు ఇబ్బందుల్లే కుండా చూడాలని డీపీవో శ్రీనివాస్ సిబ్బం దికి సూచించారు. గురువారం మండలం లోని నగర్, లోకేశ్వరం, గడ్‌చాంద, మొహళ తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సంద ర్భంగా సెగ్రిగేషన్ షెడ్లు, సీసీ రోడ్లు, నీటి వసతులను పరిశీలించారు. ఎంపీడీవో సోల మాన్‌రాజ్, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

వేసవి దుక్కులతో లాభాలెన్నో

- చీడపీడలు తగ్గి పంటలకు ప్రయోజనం
- పెరగనున్న దిగుబడులు
- గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు



కుంటాలలో ట్రాక్టర్ సాయంతో దుక్కి దున్నుతున్న రైతు

కుంటాల: యాసంగి సీజన్ ముగియడంతో పం టలు చేతికొచ్చాయి.. ప్రస్తుతం భూములు ఖాళీగా ఉన్నాయి. భూసారం పెరిగేందుకు వేసవి దుక్కులు దున్నుకొని వానాకాలంలో పంటల సాగుకు సిద్ధం చేసుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నా రు. పంటలు చేతికొచ్చిన తర్వాత భూములు ఖా ళీగా ఉంచడం ద్వారా కలుపు మొక్కలు పెరిగి భూ సారాన్ని చీడపీడలు పీల్చేస్తాయి. లోతైన దుక్కులు దున్నడం ద్వారా భూమిలోని పురుగులు, చీడపీడ లు చనిపోతాయి. తొలకరి వర్షపునీరు భూమిలోకి ఇంకి ఖరీఫ్ పంటలకు రక్షణగా నిలుస్తుంది. లోతైన దుక్కులతో మొక్కలకు పోషకాలు అంది అధిక దిగుబడులు పొందవచ్చు.

బిజీ బిజీ..

వేసవి దుక్కులతో కలిగే ప్రయోజనాలను వ్యవసా యాధికారులు వివరిస్తున్నారు. దీంతో గ్రామాల్లో రైతులు వేసవి దుక్కులు దున్నుతూ బిజీ బిజీగా కనిపిస్తున్నారు.

మండలవ్యాప్తంగా వానాకాలంలో 1089 ఎకరాల్లో పత్తి, 6,143 ఎకరాలల్లో సోయా, 3,861 ఎకరాల్లో వరి, 413 ఎకరాల్లో కందులు, మిరప 245 ఎకరాల లో సాగు చేసేందుకు రైతులు సిద్ధమైనట్లు వ్యవసా యాధికారులు అంచనా వేశారు.

ప్రయోజనాలివే..

- 25 నుంచి 30 సెంటీమీటర్ల లోతులో దున్నడం ద్వారా గత పంట అవశేషాలను తొలగించ వచ్చు.
- దుక్కులతో భూమిలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది.
- భూమిలోపల ఉన్న హానికర పురుగులు, శిలీం ద్రాలు నశిస్తాయి.
- లోతు దుక్కులతో భూమి పొరలు కిందికి.. కిం ద పొరలు పైకి తిరగబడి నేల సారవంతంగా మారుతోంది.
- భూసారం వృద్ధి చెంది, పంటలో కలుపు మొక్కల బాధ తగ్గుతుంది.

తొలకరికి ముందే దున్నుకోవాలి



తొలకరి వర్షాలకు ముందే వే సవి దుక్కులను దున్నుకొని భూములను సాగుకు సిద్ధం చేసుకోవాలి. దుక్కులను లో తుగా, అడ్డంగా దున్నుకోవా లి. దీంతో చీడపీడల బాధ త గ్గి వేసుకునే పంటకు పోషకాలు అందుతాయి. వేసవి దుక్కులతో కలిగే ప్రయోజనాలపై గ్రా మాల్లోని రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

– సోమలింగారెడ్డి, ఏవో, కుంటాల

ఎండల తీవ్రతపై అవగాహన కల్పించాలి

- జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి ధన్‌రాజ్

సారంగాపూర్: ఎండలు తీవ్రంగా ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించేలా వైద్య సిబ్బంది అవ గాహన కల్పించాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధన్ రాజ్ అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో సిబ్బందితో గురువారం సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరికోతల సమయం కావడంతో రైతులు కేంద్రాల వద్దకు, పొలం వద్దకు వెళ్తుంటారన్నారు. ఈక్రమంలో ఎండలకు తట్టుకోలేక సొమ్మసిల్లి పడి పోయే అవకాశాలుంటాయని పేర్కొన్నారు. వడదె బ్బ లక్షణాలు, దాని బారిన పడకుండా తీసుకోవాలి ్సన జాగ్రత్తలను గ్రామాల్లోని ప్రజలకు వివరిం చాలని వైద్యసిబ్బందికి సూచించారు. ఇటుకబట్టీలో పని చేసే కార్మికులకు, ధాన్యం కొనుగోలు కేంద్రా ల్లో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే ఈనెల 13న జరిగే ఎన్నికల్లో భాగంగా వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండి విధు లు నిర్వర్తించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ రాజేందర్, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్, వైద్యాధికారి వేదవ్యాస్, ఏఎన్‌ఎంలు ఆశాకార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ ఫ్లెక్సీల తొలగింపు



ఫ్లెక్సీలు, జెండాలు తొలగిస్తున్న సిబ్బంది

భైంసాటౌన్: ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ ఫ్లెక్సీలను ఎంసీసీ(మో డల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అధికారుల బృందం తొల గింపజేసింది. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం భైంసా వచ్చారు. ఈ నేపథ్యంలో స్థానిక నాయకు లు భారీగా ఫ్లెక్సీలు, జెండాలు ఏర్పాటు చేశారు. నియమావళికి విరుద్ధంగా ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేయడంతో ఈమేరకు మున్సిపల్ సిబ్బం దితో వాటి ని తొలగింపజేసినట్లు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ భైంసా పర్యవేక్షక అధికారి సుధాకర్‌రెడ్డి తెలిపా రు. 13 ఫ్లెక్సీల ఏర్పాటుకు అనుమతి తీసు కు ని, పరిమితికి మించి, ప్రభుత్వ స్థలాల్లో ఏర్పాటు చేయడంతో తొలగించినట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకుందాం

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



ఖానాపూర్‌లో పార్టీలో చేరుతున్న వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే బొజ్జు



ఎల్విలో కూలీలతో మాట్లాడుతున్న విఠల్‌రెడ్డి



సోన్‌లో కూలీలతో మాట్లాడుతున్న కృష్ణవేణి

పెంబి: ఆదిలాబాద్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి, పేదింటి ఆడబిడ్డ అయిన ఆత్రం సుగుణను గెలిపిం చుకుందామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ప టేల్ అన్నారు. గురువారం మండలకేంద్రంతో పా టు అంకెన, కొరకంటి, రాయదారి, పోచంపల్లి, బుర్కపల్లి, కోరకంటి, కర్ణంలోద్ది, పోచంపల్లి, గోధు మల, సూర్యగూడ గ్రామాల్లో ఎన్నికల ప్ర చా రం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అనంతరం బీఆర్‌ఎస్‌కు చెందిన మాజీ సర్పంచ్‌లు, షెట్‌పల్లి ఎంపీటీసీ రామారావ్ అనుచరులతో ఎమ్మెల్యే సమ క్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్, నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే హామీల అమలు..

సారంగాపూర్: ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సత్తా కేవలం కాంగ్రెస్ పార్టీకే ఉందని జెడ్పీటీ సీ పత్తిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇప్పచెలిమ, పెండల్‌దరి, లింగాపూర్ గ్రామాల్లో గురువారం పార్టీ అభ్యర్థి సుగుణ తరఫున ప్రచారం చేపట్టారు. మాజీ ఏఎంసీ అధ్యక్షుడు దశరథ రాజే శ్వర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సయ్య, హాదీ, విలాస్‌రావు, రాజారెడ్డి తదితరులు ఉన్నారు.

కడెం: కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలో రాగానే ఉపాధి కూలి రూ.400కు పెంచుతామని ఆ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చొప్ప దండి దుర్గభవాని అన్నారు. గురువారం మండలం లోని పెద్దూర్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. అనం తరం ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పట్టణాధ్యక్షుడు వాజిద్‌ఖాన్, లక్ష్మణ్, బబ్లూ, అయ్యాజ్, రహీం, బ్రహ్మచారి, రఫీక్, గం గాధర్, చాంద్‌పాషా తదితరులున్నారు.

ఖానాపూర్: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం అన్నారు. గురు వారం పట్టణంలోని ఆరో వార్డు, 11వ వార్డుల్లో నాయకులతో ప్రచారం నిర్వహించారు. బూత్ ఇన్ చార్జి కంటం రవి, నిమ్మల రమేశ్, కమల్‌రాజ్, కొం డ నారాయణ, జక్కుల మహేందర్, రాజేశ్వర్, రోహిదాస్, సరేందర్, వేణు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

ఖానాపూర్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో గురువారం మున్సిపల్ మాజీ చైర్మన్ అంకం రాజేందర్, నాయకులు బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఎమ్మెల్యే బొజ్జు వారికి కండు వా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్, మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, దయానంద్, రమేశ్, శంకర్, సత్యం ఉన్నారు.

తానూరు: కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగు ణక్కను గెలిపించాలని కోరుతూ మండలంలోని ఎల్వి, హిప్నెల్లి గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహిం చారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పథ కాలను వివరించారు. పోతారెడ్డి, రాజన్న, భీమ్ పవార్, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: ఆదిలాబాద్ ఎంపీగా కాంగ్రెస్ అభ్య ర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని ఆ పార్టీ నాయ కులు మండలంలోని తిర్పెల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు రాజేశ్వర్, నాయకులు ఉపాధి కూలీలను కలిసి కాంగ్రెస్ పథకాలను వివరించారు. ఈటెల శ్రీనివాస్, నగేశ్ తదితరులు ఉన్నారు.

సోన్: ఆదిలాబాద్ ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు అల్లూరి కృష్ణవేణి అన్నారు. గురు వారం మండల కేంద్రంలో ఉపాధి కూలీలకు కాంగ్రె స్ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. పార్టీ మండలాధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, మాజీ సర్పం చ్‌లు రాజనర్సింహరెడ్డి, సాయన్న, వాసవి, హరికృ ష్ణ, రోహన్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

దిలావర్‌పూర్: సుగుణను గెలిపించాలని మండల కేంద్రంతోపాటు గుండంపల్లి, కాల్వ, న్యూలోలం గ్రామాల్లో డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు, ప్రచారం నిర్వహించారు. ఉపాధి పనుల వద్దకు వెళ్లి కూలీలకు కాంగ్రెస్ పథకాలను వివరించారు. ఎం పీపీ అక్షర అనిల్, దేవేందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు తక్కల విద్యాసాగర్‌రెడ్డి, రమణ, కోడె శ్రీనివాస్, కోడె విజయ్, మహేందర్, నర్సారెడ్డి పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని అంబకంటి, అంబకంటి తండా, ఓలా, రాజాపూర్ గ్రామాల్లో సుగుణను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, భోజారాం పటేల్, కొత్త పల్లి బుచ్చన్న, జుట్టు లక్ష్మణ్, మహేందర్, అశోక్ రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, హైమద్ పాషా పాల్గొన్నారు.

దస్తురాబాద్: ఆదివాసీ బిడ్డను గెలిపించాలని సుగు ణ కోరారు. మండలంలోని చెన్నూర్, రేవోజీపేట, మున్యాల, గొడిసీర్యాల ఆదివాసీ గూడేలతోపాటు, ఆకొండపేట, దేవునిగూడెం, బూత్కూర్ గ్రామాల్లో మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాలచారితో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. అనంతరం మం డల కేంద్రంలోని గంగపుత్ర సంఘం సభ్యులు 120మంది కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీపీ సింగరి కిషన్, కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షు రాలు దుర్గభవాని, మండలాధ్యక్షుడు దుర్గం మల్లేశ్, యువజన సంఘం జిల్లా, మండల అధ్యక్షు లు సతీశ్‌రెడ్డి, రమేశ్‌రావ్, శ్రీనివాస్, శివయ్య, శరత్ రెడ్డి, రంజిత్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: సుగుణను గెలిపించుకుందామని మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు. గురు వారం సాయంత్రం మండల కేంద్రంలోని రాధాకృ ష్ణ ఫంక్షన్ హాల్‌లో కార్యక్తల సమావేశంలో మాట్లా డారు. డీసీసీబీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి, జెడ్పీటీసీ రాజేశ్వర్, అల్లోల సురేందర్‌రెడ్డి, కేశం రమేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని బామ్నికే, మొహళ, పిప్రి గ్రామాల్లో వైస్ ఎంపీపీ నారాయణ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ మండల కన్వీనర్ గడ్డం సుద ర్శన్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, భోజన్న, శ్రీనివాస్ ఉన్నారు.

నర్సాపూర్ (జి): మండలంలోని గొల్లమాడలో ఉపాధి కూలీలతో కలిసి భారత్ జోడో అభియాన్, తెలంగాణ ప్రజా జేఏసీ, వివిధ ప్రజా సంఘాల నాయకులు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగు ణను గెలిపించాలని ప్రచారం చేశారు. కొండల్ బొర్రన్న, రమాకాంత్, రాకేశ్, ఐఎఫ్‌టీయూ నాయ కులు రామ్‌లక్ష్మణ్, నిర్మల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, జెడ్పీ మాజీ చైర్మన్ జుట్టు అశోక్, మాజీ ఎంపీపీ భోజరాం పటేల్, బుచ్చన్న రాజేశ్వర్, నర్సాపూర్ మండల యూత్ అధ్యక్షుడు నాకిడి నవీన్, గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: సగుణను ఎంపీగా గెలిపించాలని టీజేఎస్ ముధోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి సర్దార్ వినోద్ కోరారు. గురువారం బాసర మండలంలోని కౌట గ్రామంలో ఆ పార్టీ నాయకులు ప్రచారం చేశారు.

ఎమ్మెల్యేల వాహనాలు తనిఖీ

ఖానాపూర్: మండలంలోని సత్తన్‌పల్లి గ్రామంలో పెంబి ఎక్స్‌రోడ్డు వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఇన్‌చార్జి రవీందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేల వాహనాలను తనిఖీ చేశారు. ఖానాపూర్–కడెం ప్రధాన రహ దారిపై వెళ్తున్న సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు వాహనంతోపాటు పెంబి నుంచి ఖానాపూర్ వెళ్తున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు వాహనాలను అధికారులు వేర్వేరుగా తనిఖీ చేశారు.

జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఖానాపూర్: పట్టణంలోని వ్యవసాయ మార్కె ట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని అగ్రికల్చ ర్ మార్కెట్ కమిటీ డీఎం అశ్వక్ అహ్మద్ గురువారం ప్రారంభిం చారు. జొన్నలు విక్రయించిన రైతులకు క్విం టాలుకు రూ.3,180 చొ ప్పున ప్రభుత్వం చెల్లిస్తుం దని తెలిపారు. రైతులు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏడీఏ సుజాత, కార్యదర్శి సయ్యద్ అజం అలీ, ఏవో రవి, సీఈవో భూమి ఆశన్న, ఏఈవో రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతులు

కుంటాల: ఎండల నేపథ్యంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు ఎం పీడీవో రహీం పేర్కొన్నారు. గురువారం మండలం లోని అంబకంటిలో పైపులైన లీకేజీలకు మరమ్మతు లు చేయించారు. అంబకంటితండాలో నర్సరీ, వై కుంఠధామం పరిశీలించారు. ప్రత్యేకాధికారి అన్న పూర్ణ, కార్యదర్శులు ఉత్తం, సతీశ్ ఉన్నారు.

బాబా ఆలయంలో పూజలు

కుంటాల: రెండో షిర్డీగా ప్రసిద్ధిగాంచిన మండలం లోని కల్లూర్ సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. హార తి కార్యక్రమంలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వ ర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

బీజేపీ అభ్యర్థి నగేశ్‌ను గెలిపించాలి

- ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్



లోకేశ్వరం: అబ్దుల్లాపూర్‌లో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామారావ్ పటేల్



లక్ష్మణచాంద: బోరిగాంలో..



కుభీర్‌లో మాట్లాడుతున్న నాయకులు

లోకేశ్వరం: అందుబాటులో ఉంటూ నియోజకవర్గా న్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అన్నారు. గురు వారం మండలంలోని కన్కపూర్, అబ్దుల్లాపూర్, జోహర్‌పూర్ గ్రామాల్లో ఉపాధి పనుల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గోడం నగేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కూలీలను కోరారు. బీజేపీ కన్వీనర్ జయసాగర్‌రావు, నారాయణ్‌రెడ్డి, మెండె శ్రీధర్, మంద భాస్కర్, మంద గణేశ్, మహేందర్‌రెడ్డి, అనిల్‌పటేల్, నరేందర్‌రెడ్డి, గోపి, సాయన్న, గన్ను వెంకట్‌రెడ్డి, సరస్వతి, భోజన్న ఉన్నారు.

సారంగాపూర్: బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ మండలాధ్య క్షుడు విలాస్ అన్నారు. గురువారం మండలంలోని కంకెట, తాండ్ర(జి), ప్యారమూర్ గ్రామాల్లో ఉపా ధిహామీ కూలీలవద్దకు వెళ్లి ప్రచారం చేపట్టారు. మంతెన గంగారెడ్డి, రాజేందర్‌రెడ్డి, రాంశంకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రావణ్‌కుమార్, సాహెబ్‌రావు, మధు, తిరుమలచారి, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

కుభీర్: మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఇం టింటికీ వెళ్లి జి.నగేశ్‌ను గెలిపించాలని ప్రచారం చేశారు. మండలాధ్యక్షుడు ఏశాల దత్తాత్రి, గంగాశే ఖర్, మ్యాకల రాజు, నాగార్జున, డాక్టర్ గణపతి, నగేశ్, బి.శేఖర్, డి.లింగన్న తదితరులు ఉన్నారు.

కుంటాల: దేశ అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని మండల ఉపాధ్యక్షురాలు మౌనిక పేర్కొన్నారు. గురువారం మండలంలోని కల్లూర్ లో కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిం చారు. మండల కన్వీనర్ గుద్దేటి నర్సయ్య, పసుల నవీన్, శ్రీనివాస్, దిగంబర్ పటేల్, లక్ష్మణ్, విలాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: దేశం కోసం, ధర్మం కోసం కమలం గుర్తుకు ఓటేసి బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్‌ను గెలిపించాలని ఆపార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గురువారం మండలం లోని కనకాపూర్, నర్సాపూర్ (డబ్ల్యూ), బోరిగాం గ్రామాల్లో ఉపాధి కూలీల వద్దకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. కార్యక్రమంలో అడ్వాల రమేశ్, ముత్యంరెడ్డి, గోవర్ధన్, జీవన్‌రెడ్డి, ముత్తన్న, రాజు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు పరిశీలన

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడ, తిమ్మా పూర్ (జి), రాంపూర్, నందన్ గ్రామాల్లోని వరి ధా న్యం కొనుగోలు కేంద్రాలను గురువారం క్లస్టర్ ఏఈఓలు గణేశ్, భాగ్యలక్ష్మి, రమ్య పరిశీలించారు. నిబంధనలు పాటిస్తూ తేమశాతం పరిశీలించి తూ కం వేయాలని నిర్వాహకులకు సూచించారు. అ కా ల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం కొనుగోళ్లు వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. నారాయ ణరెడ్డి, లస్మన్న, కాల్వ భోజన్న, నిర్వాహకులు గోస్కుల భూమయ్య, రవి, బుచ్చన్న పాల్గొన్నారు.





నిబంధనలు పట్టవా..?

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని శివాజీచౌక్‌లో గురువారం బీఆర్ ఎస్ నాయకులు కేటీఆర్ రోడ్డుషో ఏర్పాటు చేశారు. కార్నర్ మీటింగ్ వేదిక కోసం వేపచెట్టు కొమ్మలు నరికేశారు. మరోవైపు శివాజీచౌక్‌లో కట్టిన గులాబీ జెండాలు ఈదురుగాలులకు తెగి అడ్డుగా రావడంతో ప్రయాణికులు ఇబ్బందులుపడ్డారు. ఎన్నికల కోడ్‌కు విరుద్ధంగా పార్టీ జెండా లను నడి రోడ్డుపై ఏర్పాటు చేశారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

మహిళా సాధికారతపై అవగాహన



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీడీపీవో శ్రీమతి

తానూరు: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేం ద్రంలో గురువారం మహిళా సాధికారతపై ఆయా గ్రామాల్లోని అంగన్‌వాడీ టీచర్లకు ఐసీడీఎస్ సీడీపీ వో శ్రీమతి అవగాహన కల్పించారు. ఈసందర్భం గా వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, బాల్యవివాహాల నిర్మూలన, సఖీ సేవలు, మహిళల హక్కులు, లింగ సమానత్వం గురించి వివరిం చారు. గర్భిణులు, కిశోర బాలికలు తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణు లు ప్రతి నెల స్థానిక ఆరోగ్యకేంద్రంలో వైద్య పరీక్ష లు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమం లో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శారద, మిషన్‌శక్తి ఇన్ చార్జి జ్యోతి, మౌనిక, ఆర్థిక అక్షరాస్యత నిపుణులు శైలజ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మహారాణా ప్రతాప్ జయంతి



నివాళులర్పిస్తున్న రాజ్‌పుత్‌లు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలో మ హారాణా ప్రతాప్ జయంతి వేడుక లను గురువారం రాజ్‌పుత్ సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక మినీ ట్యాం క్‌బండ్ వద్ద మహారాణా ప్రతాప్ విగ్రహానికి, వారి చిత్రపటానికి పూ లమాలలు వేసి నివాళులర్పించా రు. అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ పోరాటయోధుడు ప్రతాప్ జీ వితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమం లో రాజ్‌పుత్ సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్‌సింగ్, సభ్యులు అనిల్, సుశీల్, సాయి, కిషన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.